08ATP27_08ATP27.qxd 19-09-2025 PM 11:23 Page 1



# గ్రీన్ ఫీల్డ్ హైవేలో అపోహతో హత్య

**గ్రీన్ ఫీల్డ్ హైవే కూలీని కత్తితో పొడిచి చంపిన సహచర ఇద్దరు కూలీలు.**

గోరంట్ల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



హత్యకు గురికాబడ్డ భువనేశ్వర్.

కూలీల మధ్య జరిగిన చిన్నపాటి గొడవ ఆఖరికి కత్తులతో పొడుచుకొని హ్యాపీ చేసే స్థాయికి చేరి నిండు ప్రాణాలు బలి కొన్న సంఘటన చోటుచేసుకుంది. ఇలాంటి సంఘటన గోరంట్ల మండలంలోని గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే పనులు చేస్తున్న మధ్యప్రదేశ్ లోని సింగ్ రౌలి జిల్లా మేట వాయి గ్రామ వాసి భువనేశ్వర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన భువనేశ్వర్ తో పాటు అదే రాష్ట్రానికి చెందిన మరో తోటి కూలీలు దిల్బర్ మరియు గోవింద్ లు కొంతకాలంగా గ్రీన్ ఫీల్డ్ హైవే పనులలో కూలీలుగా ఉంటూ హైవే పక్కన తాత్కాలిక షెడ్లలో నివాసం ఉంటున్నారని తెలిపారు. అయితే ఈనెల 17న రాత్రి సమయంలో మృతుడు భువనేశ్వర్ మద్య మత్తులో తిట్టుకుంటున్నాడని అయితే ఆ వ్యక్తి మాతోనే తిడుతున్నాడని భావించిన దిల్బర్, గోవిందులు అతనితో ఘర్షణకు దిగి ఒకరు కట్టెతోనూ మరొకరు కత్తితో భువనేశ్వర్ ను పొడవడం కొట్టడం జరగడంతో తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. గాయపడ్డ క్షతగాత్రుని హుటాహుటిన గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్సల అనంతరం అక్కడ నుంచి హిందూపురం అక్కడ నుంచి అనంతపురం తరలించగా మార్గమధ్యంలోనే భువనేశ్వర్ చనిపోయినట్టు అక్కడి డాక్టర్లు నిర్ధారించినట్లు తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులు అయిన శిలాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బోయే శేఖర్ తెలిపారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో శవ పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. సంఘటన స్థలాన్ని క్లూస్ టీం పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు.



సంఘటనా స్థలంలో క్లూస్ టీం తో పాటు స్థానిక సీఐ

# వార్తకు స్పందించిన రెవెన్యూ అధికారులు

వార్త ప్రభావం

గుమ్మగట్ట సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఎట్టకేలకు స్పందించిన రెవెన్యూ అధికారులు సమయానికి ఆఫీసులో అధికారులు లేక పనులు కాక ప్రజలకు తప్పవా ఈతిప్పలు అనేశీర్షికతో శుక్రవారం వార్త దినపత్రికలో ప్రచురించడంతో వార్తకు రెవెన్యూ అధికారులు స్పందించిన అనంతరం తహశీల్దార్ రజాక్ వలి మాట్లాడుతూ... 75వీరాపురం గ్రామానికి చెందిన పొలం సమస్య తో ఉన్న బాధితులకు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఉన్నతాధికారులుకు నివేదికను సమర్పించి పరిష్కారం చేస్తామని తెలిపారు.

# పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం.

కొత్తచెరువు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త.



అమ్మ పేరుతో మొక్క నాటుతున్న ఐసిడిఎస్ సిబ్బంది దృశ్యం

పుష్కలమైన పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు తీసుకుంటేనే విద్యార్థుల లో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఎ .రజిత అన్నారు. కొత్తచెరువు మండలం మరకుంటపల్లిలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పోషణ్ మాహ్ మాసో ఉత్సవాలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు శిశువులు తీసుకోవాల్సిన పోష్టికాహారం గురించి తెలిపారు. అందుబాటులో కారు చౌకగా దొరికే పండ్లు, కూరగాయల గురించి ఆమె చక్కగా వివరించారు. పాలు, గుడ్లు విరివిగా తీసుకోవాలని సూచించారు. అప్పుడే పుట్టిన బిడ్డ సహా తల్లి కూడా ఆరోగ్యంగా ఉంటారని స్పష్టం చేశారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను వివరించారు. అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తయ్యాకే పెళ్లి చేయాలని, లేకపోతే అనేక అనర్థాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. అంతకు ముందు కుటుంబంలోని భార్య, పిల్లలకు మంచి పౌష్టికాహారం అందిస్తామని తండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అమ్మ పేరుతో ఒక మొక్క చొప్పున నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాద్రి, ఉమాదేవి, అంగన్వాడీ వర్కర్లు శ్రావణి, సరోజ, ఆశా కార్యకర్త చంద్రకళ పాల్గొన్నారు.

# సాంప్రదాయ క్షవరవృత్తిని కాపాడండి

**- జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాసులు**

గుంతకల్లు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

సాంప్రదాయ క్షవరవృత్తిని కాపాడాలని ఆ సంఘం జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాసులు అన్నారు. గత నాలుగు రోజులుగా కార్పొరేట్ సెలూన్లను తొలగించాలని కోరుతూ సంతకాల సేకరణ చేసిన ప్రతులను శుక్రవారం మున్సిపల్ కమీషనర్‌కు అందజేశారు. కోశాధికారి బ్రహ్మకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనివాసులు మాట్లాడుతూ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్పొరేట్ సెలూన్లు తొలగించాలని గత 15 రోజులుగా ఉద్యమం చేస్తున్నా ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం బాధాకరమన్నారు. కులమతాలకు అతీతంగా 3 వేల మంది సంతకాలు చేసి మద్దతు తెలిపారని పేర్కొన్నారు. దాదాపు 1500 కుటుంబాలు క్షవరవృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి కార్పోరేట్ సెలూన్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కసాపురం రమేష్, సురేంద్రబాబు, వైటిచెరువు రమేష్, పట్టణ అధ్యక్షుడు బెలగంటి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి సూరి, నాయకులు అజయ్, సురేంద్ర, శివ, ఎర్రస్వామి వాసు, భాస్కర్, చరణ్, బాల, తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చిన డిఎస్పి విజయ్ కుమార్

పుట్టపర్తి, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న డిఎస్పి విజయ్ కుమార్ దృశ్యం

మైనర్ బాలికలు, మహిళలు పై లైంగిక వేధింపులు అత్యాచారాలు కిడ్నాప్ లతోపాటు పలు హత్యలకు పాల్పడినటువంటి నేరస్తులకు శుక్రవారం పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి విజయ్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు పుట్టపర్తి రూరల్ పోలీస్ స్టేషన్లో 13 మంది నేరస్తులను పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, రూరల్ సీఐ సురేష్ ,ఎస్ ఐ లింగన్నలు, వారిని స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. వీరి కదలికలపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందని , ఎక్కడైనా బాలికలు, మహిళలపై అత్యాచారాలు, నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. రౌడీషీటర్స్ ట్రబుల్ మాంగర్స్ పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టామని , ఎవరైనా గ్రామాలలో అల్లర్లు గొడవలు సృష్టించాలని చూస్తే, అటువంటి వారిపై పోలీస్ శాఖ పరంగా కఠినంగా వ్యవహరిస్తామని డి.ఎస్.పి విజయ్ కుమార్ హెచ్చరించారు.

# నూతన ఈపాస్ యంత్రాల పంపిణీ

**జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్..**

పుట్టపర్తి(కలెక్టరేట్), సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



ఈ పాస్ యంత్రాల పనితీరును పరిశీలిస్తున్న జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్

రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ ద్వారా మంజూరు అయినా 1367 కొత్త ఈపాస్ యంత్రాలను జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ లాంఛనంగా డీలర్లకు శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు డివిజన్ వారీగా షెడ్యూల్ ప్రకటించి, పాత యంత్రాలను తిరిగి స్వీకరించి వాటికి కొత్త ఈ పాస్ యంత్రాలను అనుసంధానం చేశామన్నారు. ఇందుకు సంబంధించి గత రెండు రోజులుగా మండలాల వారీగా ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్త యంత్రాల్లోని సౌకర్యాలను అధికారులచే డీలర్లకు వివరించారు. వీటి ద్వారా కార్డు దారుడి కళ్ళు స్కాన్ చేసి, స్మార్ట్ కార్డు స్వైప్ చేసి, లేదా వేలిముద్రల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయవచ్చన్నారు. ఈ ఆధునిక సదుపాయాల వల్ల ఫెయిల్యూర్ కేసులు గణనీయంగా తగ్గడం తోపాటు రేషన్ సరుకులు వేగంగా, సులభంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఇకపై సెప్టెంబర్ 26వ తేదీ నుండి 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు మరియు వికలాంగులకు రేషన్ సరుకులు అందజేయడముతో జిల్లా వ్యాప్తంగా 1367 చౌక ధరల దుకాణాలలో ఈపాస్ యంత్రాల వినియోగం అధికారికంగా ప్రారంభం కానుందని ఆయన పేర్కొన్నారు.

# ఆరోగ్యకరమైన కుటుంబంగా తీర్చిదిద్దడమే కూటమి ధ్యేయం

గుమ్మఘట్ట సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



వైద్య శిబిరం నిర్వహిస్తున్న డాక్టర్లు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో "స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం భాగంగా బిటిపి 75వీరాపురం గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని డా.సందేశ్ షాలోం డాక్టర్ రాం కిషోర్ పర్యవేక్షణలో శుక్రవారం నిర్వహించారు. మహిళల ఆరోగ్యం, పోషణ,పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి గ్రామ మహిళలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపించే క్యాన్సర్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,ఏవైనా చిన్నపాటి అనుమానాలు ఉన్న వెంటనే స్కానింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.శిబిరంలో గ్రామ ప్రజలకు బీపీ,డయాబెటిస్ పరీక్షలు నిర్వహించి, వ్యాధిగ్రస్తులకు ఉచిత మందులు అందజేశారు. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న మహిళలు,కిశోర బాలికలకు హీమోగ్లోబిన్ పరీక్షలు చేసి,రక్తహీనత ఉన్న వారికి అవసరమైన మందులు అందజేశారు.గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు, కౌన్సిలింగ్ నిర్వహించి, గర్భధారణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,సరైన పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు.అలాగే వారికి ఎం.సి.పీ కార్డులు అందజేశారు.ఇక పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. యుక్తవయసు బాలికలు, మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సందేశ్ షాలోం డాక్టర్ రాం కిషోర్ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్న కృష్ణ సూపర్ వైజర్ ఆదిబయమ్మ ఏ ఎన్ ఎం లు,ఎం ఎల్ హెచ్ పి లు, ఆశా వర్కర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, , 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురుకి గాయాలు

గుమ్మఘట్ట సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులు



మండల పరిధిలోని 75 వీరాపురం గ్రామ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం రెండు ద్విచక్ర వాహనాల ఢీ కొని ప్రమాదం చోటు చేసుకుంది కుటుంబికులు తెలిపిన వివరాల మేరకు రాయదుర్గం నుంచి స్వగ్రామానికి బయలుదేరిన యల్లప్ప టివియస్ లో ప్రయాణమవుతుండగా వెనుక నుంచి అదే మార్గంలో వస్తున్న ద్విచక్ర వాహనం వెనుక నుంచి ఢీకొనడంతో అక్కడికక్కడే క్రింద పడి గాయాలపాలయ్యారు స్థానికులు గమనించి హుటాహుటిన అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు గాయపడినవారిలో తాళ్ళకేర గ్రామానికి చెందిన గొల్ల రవి,రవి కుమార్,75 వీరాపురం గ్రామానికి చెందిన యల్లప్ప అను వారు గాయపడినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు

# ప్రతి గ్రామంలో వైఎస్ఆర్‌సిపి జెండా ఎగరాలి



కార్యకర్తలతో మాట్లాడుతున్న మండల అధ్యక్షులు రాము

గుంతకల్లు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వైఎస్ఆర్‌సిపి జెండా ఎగరాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని అయ్యవారిపల్లి, ఇమాంపురం, కదిరిపల్లి, నాగసముద్రం, నెలగొండ, వెంకటంపల్లి, చింతలాంపల్లి, పులుగుట్టపల్లి పెద్ద తండా, మల్లేనపల్లి, ధోనిముక్కల గ్రామాల్లో ఆయా గ్రామాల కార్యకర్తలతో సమావేశమై గ్రామ కమిటీ ఎన్నికలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి.రాము, నాయకులు పాటిల్ జయరాంరెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు పెద్దనేని రంగనాయకులు, పంచాయతీరాజ్ విభాగం కమిటీ అధ్యక్షులు కసాపురం తిక్కస్వామి, రైతు విభాగం నియోజకవర్గం అధ్యక్షులు బాబురావు, మాజీ సింగిల్ విండో ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, గోవింద్‌నాయక్, హనుమంతు, దశరథ, దొడ్డి వెంకటేష్, ప్రభాకర్‌రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోండి

**- పోస్టల్ ఇన్వెక్టర్ చంద్రశేఖర్**

బెలుగుప్ప, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త




మాట్లాడుతున్న పోస్టల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్

ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఖాతాదారులకు సూచించారు. మండల కేంద్రంలోని స్థానిక వన్నూరు స్వామి కట్ట దగ్గర శుక్రవారం ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఖాతాదారులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పోస్టల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. బ్యాంకు ఖాతాలో కన్నా తక్కువ గా తపాలా ఆఫీసులో రూ.200 నగదు చెల్లించి ఖాతాదారులుగా చేర్చుకుంటామన్నారు అలాగే ఒక సంవత్సరానికి రూ.7.55 ఖాతాదారులు చెల్లించుకుంటే రోడ్డు ప్రమాదంలో మృతి చెందితే 15 లక్షలు బీమా వర్తిస్తుందని తెలిపారు. అలాగే సంవత్సరానికి 555 రూపాయలు చెల్లిస్తే అనారోగ్యంతో మృతి చెందితే పది లక్షలు ఇన్సూరెన్స్ బీమా వర్తిస్తుందన్నారు. అది కూడా 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలు హెల్త్ ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు. మే మందించే సేవలు సేవింగ్స్ , కరెంట్ అకౌంట్ పోస్ట్మాన్ ద్వారా మీ ఇంటి వద్దకే బ్యాంకింగ్ సదుపాయం కరెంటు నీటి, ఫోన్ బిల్లులు చెల్లింపులు ఎన్ఈఎఫ్‌టి అండ్ ఆర్‌టిజిఎస్ఐ ఎంపిఎస్ చెల్లింపులు అలాగే మొబైల్ బ్యాంకింగ్ పోస్ట్ ఆఫీస్‌లో గల సంక్షేమ పథకాలు అలాగే తల్లికి వందనం గ్యాస్ సబ్సిడీ వాహన మిత్ర అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకాలు పోస్టల్ ద్వారా అందిస్తామని ఖాతాదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐపిపిబి అసిస్టెంట్ మేనేజర్ నవనీత్, టిడిపి నాయకుడు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పోస్ట్మాస్టర్ శివ, డాక్టర్ మధుసూదన్ రావు, మల్లికార్జున సిబ్బంది ఉమ్మల నాయక్, వన్నూరు స్వామి, శివ, సదానంద, శివానంద తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొల్హాపురి మహాలక్ష్మి దేవికి పూజలు

అగళి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



పూజలు అందుకుంటున్న కొల్హాపురి మహాలక్ష్మి దేవి

అగళి మండలానికి సమీపంలో ఉన్న రత్నగిరి కొల్హాపురి మాలక్ష్మికి శుక్రవారం పూజలు ఘనంగా జరిగాయి. మహాలక్ష్మికి శుక్రవారం అంటే ప్రీతికరమైన రోజు. సదరు రోజు దేవీ పూజల్లో పాల్గొంటే అన్ని మంచి జరుగుతాయని, సకల సౌక్యాలు కలుగుతాయని, ఆర్థికంగా పురోగాభివృద్ధి చెందుతాయని, దీర్ఘకాలిక వ్యాధులు నయం అవుతాయని భక్తుల విశ్వాసం. శుక్రవారం రోజు ప్రత్యేకంగా అగళి, రొళ్ల మండలం నుంచే కాకుండా ఇతర కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేయిస్తారు. ముఖ్యంగా ఇక్కడ మడకశిర నియోజకవర్గంలో జన్మించిన మహిళలు ప్రత్యేకంగా మహాలక్ష్మి అమ్మవారికి గంగపూజ చేయడం, అనంతరం భక్తి శ్రద్దలతో హారతి అనగా బోనాలను ఏర్పాటు చేసి చలువ పిండి, గన్నేరు పూలు, వేపాకులతో అలంకరించి కొల్హాపురి మహాలక్ష్మి దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి గన్నేరు పూలను, వేపాకులను ఉదేవాలయంపై వేయడం ఆనవాయితీ. ఇలా హారతులను, గంగపూజ చేయడంతోపాటు దేవికి కొత్త చీర, బియ్యం, తమలపాకులు, పూలను దేవికి సమర్పించడం ఆనవాయితీ. పూలతోపాటు గాజులను సమర్పించడం ఆనవాయితీ. అవి అమ్మకు ఇస్తే మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. మహా మంగళహారతి అనంతరం ఆలయ మండలి వారు ఏర్పాటు చేసిన భోజనాన్ని భక్తులు ఆరగించారు.

# ఒడిసిలో మండల డీలర్లకు...ఈ పాస్ రీప్లేస్మెంట్ మిషన్లు

గోరంట్ల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



ఈ పాస్ మిషన్ల అందజేస్తున్న అధికారులు

రాష్ట్ర సివిల్‌సప్లై కమీషనర్ ఆదేశాల మేరకు గోరంట్ల మండలంలోని చౌక ధాన్యపు డిపో డీలర్లకు నూతనంగా ఈపాస్ రిప్లేస్మెంట్ మిషన్లను అధికారులు అందచేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఒడిసి మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాల ఆవరణలో గోరంట్ల మండల డీలర్లకు ఈ పాస్ మిషన్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని చౌక ధాన్యపు డిపో డీలర్లు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో...విద్యార్థులకు డైరీలు అందజేత

**-మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి చేతుల మీదుగా పంపిణీ**



సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్

గోరంట్ల, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

గోరంట్ల మండలం మల్లాపల్లి పంచాయతీలోని జిల్లా పరిషత్ విద్యాలయంలో ఎస్అర్అర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు రాష్ట్ర బిసి సంక్షేమం, చేనేత జౌళి శాఖామంత్రి యస్. సవితమ్మ ఆదేశాల మేరకు మండల టిడిపి కన్వీనర్ బాలకృష్ణచౌదరి, హస్తకళా రాష్ట్ర డైరెక్టర్ సోమశేఖర్, మాజీ సర్పంచు సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచు నరేష్, మాజీ కన్వీనర్ నరసింహులు, మహమ్మద్, వెంకటరెడ్డి, నరేష్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో హై స్కూల్ విద్యార్థులకు స్కూల్ డైరీ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లాపల్లి హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మంత్రి సవితమ్మ సమకూర్చిన డైరీలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కలగేరి రామాంజనేయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న నది వద్ద బారికేట్లు ఏర్పాటు.

**బూదిలి చిత్రావతి బిడ్జ్ వద్ద. ప్రమాదాల నివారణ కోసం ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న సీఐ బోయ శేఖర్.**

గోరంట్ల సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



భారీ కేట్ లు ఏర్పాటు చేస్తున్న సిఐ బృందం.

గోరంట్ల మండలంలోని బూదిలి గ్రామం వద్దగల చిత్రావతి నది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ముందస్తు ప్రమాద నివారణ కోసం వాహనాల రాకపోకల నియంత్రణకై గోరంట్ల సిఐ బోయ శేఖర్ బారికెట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి నది ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్తలు చేపడుతూ నదికి ఇరువైపులా బారికెట్లు ఏర్పాటు చేయడంపై ప్రయాణికులు స్థానికులు పోలీసులను అభినందిస్తున్నారు. ప్రత్యేక చొరవ చూపిన సిఐ బోయ శేఖర్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రక్త గ్రూపులపై అవగాహన అవసరం

గుంతకల్లు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రక్త గ్రూపులపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని మెడికల్ ఆఫీసర్ పవిత్ర ప్రజ్ఞ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్‌లు అన్నారు. శుక్రవారం నేషనల్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే ను పురస్కరించుకొని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్త గ్రూపు పరీక్షలు తెలుసుకుంటే అత్యవసర సమయాల్లో ఇతరులకు రక్తదానం చేయవచ్చన్నారు. రక్త ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అలాగే రక్తదానంపై ఉన్న అపోహలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి, ఆధ్యాపకులు రాఘవ ఆనంద్, బి.శివకుమారి, ల్యాబ్ టెక్నీషియన్లు సత్య, ఉమాదేవి, ఏరియా ఆసుపత్రి సిబ్బంది రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో రైల్వే కార్మికులు నిరసన



కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

తమ న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ, శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో, కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 8వ వేతన సంఘాన్ని వెంటనే నియమించాలని, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్యాలయం వద్ద కార్మికులు ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీజిల్ షెడ్ బ్రాంచ్ కార్యదర్శి రామాంజనేయరెడ్డి, కోశాధికారి కృష్ణనాయక్, నారాయణ, హెడ్ క్వార్టర్స్ బ్రాంచ్ కార్యదర్శి మనోహర్, ఓపెన్ కార్యదర్శి శేఖర్‌బాబు, రైల్వే ఇనిస్టిట్యూట్ కార్యదర్శి రసూల్, ఏడిఎస్ నారాయణ, హనుమంతు, పరశురాముడు, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో డాక్యుమెంట్ రైటర్ల నిరసన

గుత్తి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



నిరసన వ్యక్తం చేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు

పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట శుక్రవారం దస్తావేజు లేఖరులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పెన్ డౌన్ చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2.0,ఆధార్‌ఓటిపి విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో బండి సత్య, అనంత, రఘు, నరేష్, సిరాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ పద్ధతుల ద్వారానే అధిక దిగుబడి - ఏడిఏ

గుత్తి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



రైతులకు సూచనలు ఇస్తున్న దృశ్యం

రైతులు రసాయనిక మందుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను వినియోగిస్తే అధిక దిగుబడి సాధ్యమవుతుందని వ్యవసాయశాఖ ఏడిఏ వెంకటరాముడు తెలిపారు. మండలంలోని కొత్తపేట గ్రామంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్‌బిఓతో అనుసంధానమై రైతుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి ముస్తాక్‌అహ్మద్, ఎఫ్‌పిఓ ప్రెసిడెంట్, గోపాల్ వెంకటేష్, శ్రీనివాస్, ఎంపిఇఒలు రాజ్యలక్ష్మి, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న చిత్రావతి నది

చిలమత్తూరు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



ప్రవహిస్తున్న చిత్రావతి నది

గురువారం రాత్రి కర్ణాటక ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా పరగోడు డ్యాం పూర్తిగా నిండిపోయి పొంగి పొర్లడంతో చిత్రావతి నది ఉధృతంగా పారుతోంది. డ్యాం నుండి నీరు విడుదల కావడంతో మండలంలోని కొడికొండ వద్ద చిత్రావతి పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది. ఉధృత ప్రవాహం కారణంగా సుబ్బారావుపేట, చాగలేరు, కొడికొండ గ్రామాలకు వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. నదీ పరివాహక ప్రాంతాల్లో పంట పొలాలు నీట మునిగాయి. ప్రజలు అత్యంత అప్రమత్తంగా వుండాలని అధికారులు సూచించారు.

# బాలింతల ఆరోగ్య పరిరక్షణ అంగన్‌వాడీలదే -సిడిపిఓ వరలక్ష్మి

లేపాక్షి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఓ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గర్భవతుల ఆరోగ్యం కోసం పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఆ పథకాలు బాలింతలకు కూడా అమలవుతాయని, బలింతల ఆరోగ్య పరిరక్షణ అంగన్‌వాడి కార్యకర్తలదేనని సిడిపిఓ వరలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం బిసలమానేపల్లి అంగన్‌వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో సిడిపిఓతో పాటు సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు. బాలింతలు కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలన్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో కేవలం బాలింతలకు కారంపొడి మాత్రమే పెడుతున్నారని దానిని వదిలి వారికి ఇష్టమైన. ఆకుకూరలు, కూరగాయలు క్రమం తప్పకుండా ఇవ్వాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడి కేంద్రానికి వచ్చే వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరఫరా చేస్తున్న పదార్థాలను అంగన్‌వాడి కార్యకర్తలు వారికి అందచేయాలని చూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు గీత, మమత, లక్ష్మీదేవి, సహాయకులతో పాటు కిశోర బాలికలు, పలువురు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో తిరిగే ఆవులను గోశాలకు తరలిస్తాం-అసిస్టెంట్ కమీషనర్ ఎం.లక్ష్మీదేవి

గుంతకల్లు, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

బహిరంగ ప్రదేశాల్లో తిరుగుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న ఆవులను గోశాలకు తరలిస్తామని అసిస్టెంట్ కమీషనర్ ఎం.లక్ష్మీదేవి అన్నారు. శుక్రవారం వార్త దినపత్రికలో "దారుల నిండా ఆవుల మంద" అన్న కథనంపై ఆమె స్పందించారు. ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆవుల యజమానులకు ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేశామన్నారు. చైర్‌పర్సన్ భవాని ఆధ్వర్యంలో ఆవుల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు.

# తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం



మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భగ్గిరి త్రివేణి



సమావేశానికి హాజరైన సర్పంచులు, అధికారులు

**బత్తలపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

ప్రజలు తమ సమస్యలు స్థానికంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు పరిష్కారం చేస్తారనే ఆశతో ఓటు వేసి గెలిపించిన ప్రజల ఆశలపై ప్రజా ప్రతినిధులు మాట్లాడకపోగా, అధికారులు సైతం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తు, ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి సైతం తూతూ మంత్రంగా వస్తుండడంతో ప్రజలు తమ గతి ఇంతేనని సరిపెట్టుకుంటున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ భగ్గిరి త్రివేణి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి హాజరు కావలసిన ఎంపీటీసీ సభ్యులు కేవలం నలుగురు మాత్రమే హాజరు కావడం, సర్పంచులు కూడా నలుగురే హాజరు కావడం, సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సిన వివిధ శాఖల అధికారులు తమకేమీ పట్టనట్లు తమను ఎవరు ఏమి చేయలేరనే ధీమాతో సమావేశానికే డుమ్మా కొట్టడం విశేషం. ఈ సమావేశం వల్ల ఎవరికి ఉపయోగమో వారికే తెలియాలి. ఇది బత్తలపల్లి మండల సర్వసభ్య సమావేశం తీరుతెన్ను. సమావేశం ప్రారంభం కాగానే అజెండా ప్రకారం అధికారులను పిలిచి ఆయా శాఖల ప్రగతిని వివరించాలని ఎంపీడీవో నరసింహానాయుడు, పరిపాలన అధికారి గంధమనేని శ్రీనివాసులు శాఖల వారీగా పేరు పెట్టి పిలిచినా సగానికి పైగా అధికారులు ఎవరూ సమావేశానికి హాజరు కాకపోవడం విశేషం. ముఖ్యంగా మండల తహసిల్దార్, ప్రభుత్వ వైద్యాధికారి, కూడా హాజరు కాలేదు. అధికారాలు లేని పదవులతో సమావేశానికి వెళ్లిన వెళ్లకపోయినా ఒకటే అనే భావనతో ఎంపీటీసీ సభ్యులు హాజరు కాలేదులే అని భావించినా, వేలాది రూపాయలు ప్రభుత్వం నుండి జీతాలు పొందుతూ ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు సమావేశానికి డుమ్మా కొట్టారు. వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, పశువైద్యాధికారి గుర్నాథ్ రెడ్డి, ఏపిఎం హరి ప్రసాద్, ట్రాన్స్కో ఏఈ శివయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జ్యోతి, హౌసింగ్ ఏఈ విశ్వనాథ్, తమ శాఖల ప్రగతి, అమలు చేస్తున్న పథకాలను సంక్షిప్తంగా రెండు ముక్కలలో వివరించారు. సమావేశం మొత్తానికి ఒకే ఒక్క సర్పంచ్ దంపట్ల సర్పంచ్ చల్లా కరుణాకర నాయుడు తమ పంచాయతీలో పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చే ప్రజాప్రతినిధులు లేకపోవడం, సమాధానం చెప్పే అధికారులు లేకపోవడంతో సమావేశం తూతూ మంత్రంగా ముగిసింది. సమావేశానికి ఎంపీపీ బగ్గిరి త్రివేణితో పాటు జడ్పిటిసి కోటి సుధా, వైస్ ఎంపీపీలు గజ్జల వెంగళరెడ్డి, పార్వతమ్మ, ఎంపీడీవో నరసింహనాయుడు, పరిపాలన అధికారి శ్రీనివాసులు, ఉప ఎంపీడీవో కృష్ణప్ప, సర్పంచులు చల్లా కరుణాకరనాయుడు, ప్రభాకరరెడ్డి, మాదిరెడ్డి పద్మావతమ్మ, చిన్న ముసలప్ప, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాముకాటుతో మహిళ మృతి

**రామగిరి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**



మృతి చెందిన మహిళ

రామగిరి మండలం ముత్యాలమ్మ పల్లి గ్రామానికి చెందిన అంజక్క(45) వైఫ్/ఆఫ్ నాగన్న, అను మహిళ తన ఇంటి వద్ద కాలకృత్యాలు తీర్చుకొనుటకు బాత్రూంకు వెళ్లగా ప్రమాదవశాత్తు బాత్రూంలో పాము కరిచింది. కుటుంబ సభ్యులు గమనించి అంజక్కను ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని రాగా ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. అంజక్క కూలి పని చేస్తుంది. అంజక్క దంపతులకు సంతానం లేరు.

## సికేపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

చెన్నేకొత్తపల్లి సమీపన 44వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో డేవిడ్(60) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. మృతుడు చెన్నేకొత్తపల్లి నివాసుడు, వ్యాపార నిమిత్తం కనగానపల్లి మండలం మామల్లెపల్లి గ్రామంలో హోటల్ నిర్వహిస్తూ ఉండేవాడు శుక్రవారం పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై, చెన్నేకొత్తపల్లి గ్రామానికి వచ్చి పని ముగించుకుని తిరుగు ప్రయాణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద టూవీలర్‌లో జాతీయ అరహదారి, డివైడర్‌ను దాటుతుండగా పెనుగొండ వైపు నుంచి సిమెంట్ కంకర లోడుతో అతివేగంగా వస్తున్న టిప్పర్ ఢీకొట్టడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడు డేవిడ్‌కి, భార్య, శైలజ, ఇద్దరు పిల్లలు కలరు.

# ప్రతిభతోనే ఉద్యోగులకు గుర్తింపు

### ఎంపీడీవో గా పదోన్నతి పొందిన పరిపాలనాధికారి



ఎంపీడీవోగా పదోన్నతి పొందిన శ్రీనివాసులును సన్మానిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు

**బత్తలపల్లి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉద్యోగులు తమ శాఖలో ప్రతిభ కనబరిచినప్పుడే ఉద్యోగులకు గుర్తింపు వస్తుందని పలువురు వక్తలు కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని మండల పరిషత్ కార్యాలయంలో పదోన్నతి పొందిన పరిపాలనాధికారి గంధమేని శ్రీనివాసులును ఉద్యోగులతో పాటు రాజకీయాలకతీతంగా వివిధ పార్టీలకు చెందిన నేతలు ఘనంగా సన్మానించారు. గత రెండు సంవత్సరాలుగా బత్తలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న గంధమనేని శ్రీనివాసులు ఎంపీడీవోగా పదోన్నతి పొంది నల్లమాడ మండలానికి బదిలీ అయినారు. ఈ సందర్భంగా ఎంపీపీ బగ్గిరి త్రివేణి అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహానాయుడు, ఉప ఎంపీడీవో క్రిష్టప్ప, వైస్ ఎంపీపీలు గజ్జల వెంగళరెడ్డి, పార్వతమ్మ, జడ్పిటిసి కోటి సుధా, వివిధ శాఖల అధికారులు బదిలీపై వెళ్తున్న శ్రీనివాసులు గురించి కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తమ శాఖలో ప్రతిభ కనబరుస్తూ ప్రజలకు, ఉద్యోగ ధర్మానికి సమన్యాయం చేకూర్చినప్పుడే ప్రజలు ఉన్నతాధికారులు గుర్తిస్తారన్నారు. ముఖ్యంగా ప్రజలకు ఉద్యోగులకు మధ్య వారధిగా సమన్వయంతో పరిపాలన అధికారిగా విధులు నిర్వర్తించి ఉద్యోగులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులకు గుర్తింపు, మన్ననలు పొందాడని, ఇదేవిధంగా బదిలీపై వెళ్లిన మండలంలో కూడా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. సన్మాన కార్యక్రమంలో వైసీపీ మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, సర్పంచులు చల్లా కరుణాకరనాయుడు, మాదినేని పద్మావతమ్మ, మాదినేని చెన్నారెడ్డి, ప్రభాకరరెడ్డి, నెట్టెం రమణ, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం అందచేసిన మంత్రి సవితమ్మ



ఆర్థిక సాయం అందజేస్తున్న మండల్ నాయకులు

**పెనుకొండ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో ఆడదాకులపల్లి గ్రామానికి చెందిన రవీంద్రనాయక్, లతాబాయిల ఇద్దరు కుమారులు సరస్వతీ పుత్రులే.. రవీంద్రనా యక్ లారీ డ్రైవర్గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. పెద్ద కుమారుడు డేనియల్ నాయక్ ఇప్పటికే వైద్య విద్యను దాతల సహాయం పొంది విద్యనభ్యసిస్తున్నాడు. ఇప్పుడు రెండో కుమారుడు సంతోష్ నాయక్ ఎంబీబీఎస్ సీటు సాధించాడు.. కళాశాల ఫీజు చెల్లిం చినా వసతి ఖర్చులు చెల్లించలేని స్థితిలో తల్లిదండ్రులు ఉన్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ శీళిళి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారికి 30,000 ఆర్థిక సహాయం అందచేసారు. ఈ సందర్భంగా పెనుకొండలోని క్యాంపు కార్యాలయం నందు వారి తల్లిదండ్రులకు ట్రస్ట్ డైరెక్టర్ లు ,నాయకులు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేసవయ్యా , సీనియర్ టిడిపి నాయకులు నారాయణ స్వామి, గుట్టురు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ కన్వీనర్ ప్రసాద్, కుపేంద్ర శీళిళి చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ నాగార్జున డైరెక్టర్లు, నీరు గంటి చంద్రశేఖర్, రామాంజనేయులు, బాబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.....

# గ్రామాభివృద్ధి ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించండి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

గ్రామాభివృద్ధి ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో రంగనాయకులు అన్నారు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎంపీడీవో మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ ఫాగింగ్ చేయించాలని గ్రామాలలో హౌస్‌టాక్స్ ప్రజలకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవు

### -స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్





ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఏఎన్ఎం లక్ష్మి, ప్రతీజ్ఞ చేయిస్తున్న స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ జయప్రకాష్‌గౌడ్

**ఉరవకొండ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవని స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ జయప్రకాష్‌గౌడ్ సూచించారు. పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో శుక్రవారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించి ప్రజలు, అభ్యాసకులకు పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఇంట్లోని నీటిని నిలువ చేసుకునే డ్రమ్ములు, పాత్రలను వారానికి ఒకరోజు ప్రతి శుక్రవారం శుభ్రంచేసి ఎండలో ఆరబెట్టుకుంటే డెంగ్యూకు కారణమయే దోమల పుట్టుకను అరికట్టవచ్చున్నారు. మల, మూత్ర విసర్జన తరువాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. స్థానిక సచివాలయంలో అందించే ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలన్నారు. కాలనీలోని రోడ్లపైగల నీటి గుంతల్లో దోమలు వృద్ధి కాకుండా మందు చల్లించారు. అనంతరం ప్రజలతో స్వచ్ఛత హీసేవ ప్రతీజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మి, ఆశ కార్యకర్తలు శర్మస్‌బీ, మేరి మంజుల, అశ్విని, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్స్ కాలనీ సమీపంలో లగేజీ ఆటో చోరి

### -సీసీ కెమెరాల్లో నమోదైన చోరి దృశ్యాలు

### -ఉదయం ఆటోను వదిలి వెళ్లిన దొంగలు




ఆటోను తొసుకొంటూ తీసుకెళుతున్న దొంగల దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ సమీపంలో అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కన నిలిపి ఉంచిన రవి అనే వ్యక్తికి చెందిన లగేజీ ఆటో శుక్రవారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో చోరీకు గురైంది. ముగ్గురు దొంగలు ఆటోను తోసుకెళ్లి మరొక ఆటోను కూడా దొంగలించే ప్రయత్నం చేస్తుండగా ఆ ప్రాంతానికి చెందిన ఒక మహిళ గమనించి గట్టిగా కేకలు వేయడంతో ఆటోను వదలేసి దొంగలు అక్కడి నుండి పరారైనట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ చోరి దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డుకాగా స్థానికులైన ముగ్గురు వ్యక్తులు చోరీకు పాల్పడి వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడం, బాధితుడు రవి తన ఆటో చోరికు గురైందని పోలీసులకు పిర్యాదు చేసిన క్రమంలో ఉదయం 8 గంటల సమయంలో చోరీకు గురైన ఆటో అదే ప్రాంతంలో ప్రత్యక్షమైంది. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# కెనరా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోండి -మేనేజర్ మల్లయ్య



బ్యాంకు భవనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**గుడిబండ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

కెనరా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ మల్లయ్య ఖాతాదారులను కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నవీకరించిన నూతన కెనరా బ్యాంకు భవన ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి సర్కిల్ జనరల్ మేనేజర్ పాండురంగ, అనంతపురం రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గుడిబండ కెనరా బ్యాంక్ మేనేజర్ మల్లయ్య చేతుల మీదుగా బ్యాంక్ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ మేనేజర్ మల్లయ్య మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కెనరా బ్యాంకు సిబ్బంది ఎల్లప్పుడూ కృషి చేస్తామని బ్యాంకు సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తదనంతరం మహిళ సంఘ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్ అలాగే బ్యాంక్ ఖాతాదారులు మహిళా సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హేమ మండల సమాఖ్య 21వ మహాసభ



మండల సమాఖ్య మహాసభ దృశ్యం

**అమరాపురం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురంలో హేమ మండల సమైక్య కార్యాలయం నందు హేమా మండల సమాఖ్య 21వ మహాసభ కార్యక్రమం శుక్రవారం హేమ మండల అధ్యక్షురాలు సుజాత, కార్యదర్శి ఖిలత, కోశాధికారి సుమ, ఉపాధ్యక్షురాలు షాహిదా, సహాయ కార్యదర్శి లత, పార్వతమ్మ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం ముత్యాలప్ప మరియు సీసీలు వెలుగు సిబ్బంది మరియు మండల సమాఖ్య సభ్యుల సమక్షంలో 21వ వార్షిక మహాసభను ఘనంగా నిర్వహించడం జరిగింది. 20242025 వ ఆర్థిక సంవత్సరం ఆర్థిక లావాదేవీలు, ఆదాయ వ్యయాలు, 20252026 ఆర్థిక ప్రణాళిక ఆమోదం, మిగులు లోటు వివిధ నిధులు ఏర్పాటు పాలకవర్గాల సభ్యుల హాజరు లావాదేవీల పరిశీలన అవసరమైతే ఉప నిధులకు సవరణ వివిధ స్థాయి సమైక్యాలలో సహకార సభ్యత్వం పాలకవర్గ సభ్యుల ఎన్నిక అవసరమైతే తొలగింపు. మహాసభ సమావేశంలో సభ్యులందరూ ఏకాగ్రీవంగా తీర్మానం చేశారు. పై అంశాలు మహాసభలో చర్చించి తీర్మానించడం జరిగింది .ఈ సమావేశానికి ఐకెపి ఎపిఎం ముత్యాలప్ప ఎల్సి లక్ష్మీకాంత్ అంజి మండల సమైక్యం నందు సీసీలు భాస్కర్, గోపాల్, వీరేష్, నాగరాజు ,ఎఫ్ పి ఓ శ్రీనివాసులు, అకౌంటెంట్లు వరలక్ష్మి ,కెంచమ్మ, మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కస్తూరిబా పాఠశాలలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు సీజనల్ వ్యాధులు పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా మలేరియా అధికారి శ్రీ ఓబులు ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి లక్ష్మీ నాయక్ వైద్య అధికారులు డాక్టర్ అమ్రిష్ ,డాక్టర్ మనోహర్ నాయక్, మలేరియా సబ్ యూనిట్ అధికారి సెమీఉల్లా తదితర అధికారులు పాల్గొన్నారు. స్థానిక కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ జానకి మరియు పాఠశాల బోధన మరియు బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రమాదంగా ఉండాలని ఆయన కోరారు. అదేవిధంగా దోమల నివారణపై అవగాహన కల్పించారు. దోమల ద్వారా మలేరియా డెంగ్యూ వంటి రోగాలు ప్రబలి అనారోగ్యానికి గురిచేస్తాయని దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆయన అదేవిధంగా విద్యార్థులకు పరిశుభ్రతతో పాటు ఆరోగ్యం పై అవగాహన ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు మనోహర్, కిషోర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మీదేవి, ఎల్ హెచ్ పి శిల్ప, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# డెంగ్యూ జ్వరం తో విద్యార్థిని మృతి...?

**వజ్రకరూరు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**



విద్యార్థిని ఉత్రేక్ష (11)

మండలంలోని కొనకొండ్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (కోట )లో నాలుగవ తరగతి చదువుతున్న ఉత్రేక్ష (11) అనే విద్యార్థిని డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ గురువారం మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థిని బంధువులు తెలిపిన వివరాల మేరకు... కదిరి నియోజకవర్గం నల్లమడ మండలం దీన్నేకోట గ్రామానికి చెందిన నరసింహులు ఆదిలక్ష్మి ల కూతురు వజ్రకరూరు మండలంలోని కొనకొండ్ల గ్రామంలో అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటూ చదువుకుంటుంది. ఈనెల 15న జ్వరంతో బాధపడుతూ గుంతకల్లు లోని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు తీసుకువెళ్లారు. ప్లేట్లెట్స్ తక్కువగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లమని వైద్యులు సూచించారు. రెండు రోజులుగా చికిత్స అందిస్తు న్న పరిస్థితి మెరుగు పడకపోవడంతో ప్రైవేట్ వైద్యశాలకు గురువారం తీసుకువెళ్లారు. మధ్యాహ్నం చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం స్వగ్రామానికి తరలించారు. ఈ విషయంపై మండల వైద్యాధికారులను సంప్రదించగా రక్త కణాలు తగ్గి ఇన్ఫెక్షన్ వల్ల చనిపోయినట్టుగా వారి వద్ద సమాచారం ఉందని తెలిపారు.

# రైతులకు యూరియా పంపిణీ


**మడకశిర సెప్టంబర్ 19 ప్రభాతవార్త;**



రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

మడకశిర శాసనసభ్యులు ఎంఎస్.రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండల పరిధిలోని కల్లుమర్రి గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద తేదేపా మండల కన్వీనర్ నాగ రాజు, ఏఓ తిమ్మప్పలు రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్





ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**మడకశిర సెప్టంబర్ 19 ప్రభాతవార్త;**

కేంద్ర ప్రభుత్వం మహిళలకు ఆరోగ్య భద్రత కల్పించాలనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని మడకశిర శాసనసభ్యులు ఎంఎస్.రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్విహించారు. అందులో భాగంగా ప్రభుత్వాసుపత్రిలో ప్రత్యేక శిబిరాన్ని కుంచటిగ వక్కలిగ కార్పోరేషన్ ఛైర్మన్ ఎన్.లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డు ఛైర్మన్ బిఎస్.గురుమూర్తి, రాష్ట్ర ఏపిఐఐసి డైరెక్టర్ రామకృష్ణ, రోళ్ల సింగిల్ విండో అధ్యక్షుడు దాసిరెడ్డి, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శశిరేఖ, వైద్యులు ప్రభాకర్ నాయుడు, మోహన్‌బాబు, నీరజ, సాహిత్య, సునీల్‌కుమార్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిందితులు అరెస్టు వెండి సామాగ్రి స్వాధీనం



నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న వెండి సామాగ్రిని చూపుతున్న పోలీసులు

**వజ్రకరూరు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

మండలంలోని కమలపాడు గ్రామంలో ఈనెల 13న రెండు ఇళ్లలో, స్థానిక శివాలయంలో చోరీకి పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి వెండి సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగ స్వామి తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వివరాలు.... ఈనెల 13న కమలపాడు గ్రామంలో నిందితులు నాగులూరి అంజయ్య, పడిగ హనుమంతు, పడిగా రాము, లు గ్రామంలో మోటారుసైకిల్ మీద సామాన్లు అమ్మడానికి వచ్చారు. సామాన్లు అమ్మడం పేరుతో గ్రామం అంతా కలియతిరిగి తాళం వేసిన ఇళ్లను గమనించి చీకటి పడే వరకు అక్కడే ఉన్నారు. రాత్రి సుమారు ఒంటిగంట ప్రాంతంలో తిరిగి గ్రామంలోకి వెళ్లి మొదట మాజీ ఎంపీపీ శైలజ రెడ్డి ఇంటికి తాళం పగలగొట్టి ఇంటిలోకి వెళ్లి బీరువాతాళాలు పగలు పగలగొట్టారు. అందులో చీరలో దాచిన మరొక ఇనుప బీరువా తాళాలు తో వాకిలి తీసి అందులో ని వెండి సామాగ్రిని దొంగలించారు. రెండు గంటల ప్రాంతంలో కసాపురం పూజారి ఇంట్లోకి వెళ్లి నగదులు వెండి వస్తువులు దొంగతనం చేశారు. 15వ తేదీన బాధితులు వజ్రకరూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వారిదైన శైలిలో అనుమానితులను విచారణ జరపగా పై నిందితులు చోరీకి పాల్పడినట్లు సమాచారం అందింది. వారిని పట్టుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు. నిందితుల నుండి రెండు మోటార్ బైక్లు ఒక స్కూటీని, దొంగలించిన వెండి సామాగ్రినిస్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి నట్లు ఎస్ ఐ తెలిపారు.

# పేదల ఇళ్ల నిర్మాణానికి గతంలో 1.80 లక్షలు ఇవ్వగా..


### ..కూటమి ప్రభుత్వం 2.5 లక్షలతోపాటు అదనంగా మరో 40వేలు పేదలకు చేరుతోంది

### - ఇళ్ల నిర్మాణాల వ్యయం పెంపుపై పేదలు హర్షం

**అగళి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ మంచి ఇళ్లు కట్టించాలని ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. హామీ మేరకు నిర్ణయం తీసుకుంటోంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలు ఇళ్లు నిర్మించుకోవడానికి 1.80 లక్షలకు కుదించి నిర్మించారు. ఆ డబ్బులు ఇళ్ల నిర్మాణాలకు సరిపోక పేదలు కష్టాలు పడ్డారు. అది గమనించిన కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పేదలు నాణ్యమైన ఇళ్లు నిర్మించుకోవాలన్న ఉద్దేశ్యంతో గుడిసెలు లేని రాష్ట్రంగా ఉండాలని నిర్ణయించి, పేదల ఇంటి నిర్మాణ వ్యయాన్ని 1.80 లక్షల నుంచి 2.50 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులను జారీ చేశారు. ఇందులో కేంద్రం రాయితీ వాటా గతంలో మాదిరిగానే 1.50 లక్షలు కాగా, రాష్ట్రం తన వాటా కింద మరో రూ.లక్ష జత చేయనుంది. దీనికి అదనంగా ఉపాధిహామీ పథకం కింద లబ్ధిదారులకు 90 రోజులకు 39వేలు కన్వర్ జంక్షన్ నిధులు జమా చేయనున్నారు. దీంతో దాదాపు లబ్దిదారులైన పేదల ఇళ్ల నిర్మాణానికి 2.90 లక్షల వరకు ప్రభుత్వం కేటాయించ నుంది. ఈ అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకుని మంచి ఇళ్లు నిర్మించుకోవాలని కూటమి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ నాయకులు కోరుతున్నారు. పేదలు ఇళ్ల నిర్మాణానికి వ్యయం పెంచడంపై మండలంలోని ఇళ్ల లబ్దిదారులు, కూటమి ప్రభుత్వం నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళల ఆరోగ్యంతోనే...కుటుంబ ఆరోగ్యం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త**

నేటి సమాజంలో ప్రతి మహిళ ఆరోగ్యవంతంగా వుంటేనే, తద్వారా కుటుంబం అభివృద్ధి చెందుతుందని వైద్యులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ దేవేంద్రనాయక్ తెలిపారు. శుక్రవారం బేతాపల్లి పిహెచ్‌సి పరిధిలో పెద్దొడ్డి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌పిఏ పథకం మేరకు వారు మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ తదితర వాటికి ముందస్తుగా పరీక్షలు చేయించుకుంటే, చికిత్స సులభతరమవుతుందని పేర్కొన్నారు. అనంతరం మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ సుధారాణి, సూపర్‌వైజర్లు, ఆశావర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 'స్వస్త్ నారి-సశక్త్ పరివార్' వైద్య శిబిరానికి విశేష స్పందన

-18 మంది గర్భిణీలు, 37 మందికి ఇతర మహిళలకు చికిత్స



ఆమిద్యాల ఆరోగ్య ఉపకేంద్రం-2లో జరిగిన వైద్య శిబిరంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ వి.సుంకరత్నమ్మ

ఉరవకొండ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీ పరిధిలోగల ఆమిద్యాల ఆరోగ్య ఉప కేంద్రం-2లో శుక్రవారం జరిగిన స్వస్త్ నారి-సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పావని ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరాన్ని మాజీ ఎంపీపీ వి.సుంకరత్నమ్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్టోబర్ 2 వరకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాయని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని వైద్య బృందం 18 మంది గర్భిణీలతోపాటు మరో 37 మంది మహిళలకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్ శేఖర్, పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు, సీహెచ్‌వో/ఎంఎల్‌హెచ్‌పీలు భవాని, భారతి, నాగసురేఖ, రూప, హిమబిందు, ఏఎన్ఎంలు భవ్యరూప, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కుల రక్షణ సంస్థ అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా కోలేగుండ్ల శేఖర్

-నియామక ఉత్తర్వులు వెలువరించిన వ్యవస్థాపక అధ్యక్షులు వి.వై.మూర్తి



కోలేగుండ్ల శేఖర్

ఉరవకొండ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

రాజ్యాంగ హక్కుల రక్షణ సంస్థ (కాన్స్టిట్యూషన్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్) అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా ఉరవకొండ పట్టణానికి చెందిన కోలేగుండ్ల శేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, అడ్వకేట్ వి.వై.మూర్తి నియామక ఉత్తర్వులు వెలువరించారు. ఈ సందర్భంగా కోలేగుండ్ల శేఖర్ మాట్లాడుతూ ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించిన వివిధ హక్కులను తెలియజేసి వాటిని పరిరక్షించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాననా న్నరు. తనపై నమ్మకముంచి బాధ్యతలు అప్పగించిన సంస్థ వ్యవస్థాపకులు వి.వై.మూర్తికు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.6,400 కోట్లు విడుదల చేయాలి

- వైద్య విద్య ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి- ఆన్‌లైన్ విధానం రద్దుచేసి పాత పద్ధతిలోనే డిగ్రీ అడ్మిషన్లు నిర్వహించాలి- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహంవద్ద మోకాళ్లపై విద్యార్థుల ఆందోళన




మోకాళ్ళపై కూర్చొని ఆందోళన చేస్తున్న విద్యార్థులు

ఉరవకొండ, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు పెండింగ్ ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.6,400 కోట్ల రూపాయలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు డిమాండ్ చేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల్లో విద్యారంగానికి ఇచ్చిన హామీలపై ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శుక్రవారం ఉరవకొండ పట్టణంలోని క్లాక్‌టవర్ కూడలిలోగల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు మోకాళ్ళపై కూర్చొని వినూత్న రీతిలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా తగ్గుపర్తి చందు మాట్లాడుతూ గతంలో అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన 600 కోట్ల రూపాయలు కేవలం పేపరు ప్రకటనలకే పరిమితమైందని ఏఒక్క విద్యార్థి ఖాతాలో డబ్బులు జమ కాలేదని మండిపడ్డారు. వైద్య విద్యను ప్రైవేటీకరించాలని తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని పీపీపీ విధానం ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతుందన్నారు. యువగళం పాదయాత్రలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనంతపురం సాక్షిగా ఎస్‌కేయూ కేంద్రంగా తాము అధికారంలోకి రాగానే జీవో నంబర్ 77ను రద్దు చేస్తామని ఇచ్చిన హామీను అమలు చేయాలన్నారు. డిగ్రీలో ఆన్‌లైన్ విధానాన్ని రద్దుచేసి ఆఫ్‌లైన్‌లోనే అడ్మిషన్లు నిర్వహించాలన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు విద్యా సంస్థల్లోకి వెళ్లకుండా నిలువరించడానికి తీసుకొచ్చిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ వసతిగృహాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో చర్చించి సమస్యలకు పరిష్కారం చూపకపోతే ఛలో సీయం కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు ప్రభుత్వంలోవున్న మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడ పర్యటించినా నిలదీస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి రాజు, ఉపాధ్యక్షులు రాజేష్, కరుణాకర్, నాయకులు లాలుస్వామి, ఖాసీం, సిద్ధిక్, మన్సూరవలి, డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప

గుడిబండ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



ప్రజలతో మాట్లాడుతున్న ఎస్ఐ

మండల పరిధిలోని కొంకల్లు గ్రామంలో సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుళ్ళాయప్ప, ఎఎస్ఐ రమణ పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మొబైల్ ఫోన్ పట్ల అవగాహన కలిగి ఉండాలని అలాగే రోడ్డు నిబంధనలు పాటించాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా జీవించాలని ప్రజలకు సూచించారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పౌష్టికాహార వారోత్సవాలు



పౌష్టికాహార కార్యక్రమం దృశ్యం

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలము పోలేపల్లి బ్రహ్మసముద్రం గ్రామం నందు పౌష్టికాహార వారోత్సవం కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ సమావేశం నందు గర్భవతులకు బాలింతలకు రెండు సంవత్సరాల్లోపు పిల్లలకు వాళ్ల ఎలాంటి ఆహారం తీసుకోవాలి మరియు పౌష్టికాహారం గురించి తెలియజేయడం జరిగినది 8వ పౌష్టిక మాసోచ్చావం సందర్భంగా వేయి రోజుల సంరక్షణ ఐవైసీఎఫ్ మరియు పిల్లల పెంపకంల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర మొదలగు వాటి గురించి వివరించడం జరిగినది బాల్యవివాహాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు ఈ సమావేశం నందు పోలేపల్లి సర్పంచ్ , ఎమ్మెల్యే హెచ్ పి సూపర్వైజర్స్ అంగన్వాడి టీచర్స్ గర్భవతులు బాలింతలు బాలింతలు తల్లులు తండ్రులు పాల్గొన్నారు.

# గర్భిణీ మహిళలకు పోషణ ఆహార విషయంలో పురుషులదే బాధ్యత .. సిడిపిఓ నాగమణి

కనేకల్లు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ

గర్భిణీ మహిళలు పౌష్టిక ఆహారము క్రమబద్ధంగా తీసుకునే బాధ్యత పురుషుల పైన కూడా ఉందని సిడిపిఓ నాగమణి అన్నారు. పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా కనేకల్ ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ నాగమణి అధ్యక్షతన పోషణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గర్భవతులను వారి భర్తలను స్థానిక కార్యాలయంలో మన కల్పించారు. యాక్టివిటీ షెడ్యూల్ ప్రకారం పోషణ మరియు సంరక్షణలో పురుషుల భాగస్వామ్యం చెయ్యడం పురుషులకు అవగాహన కల్పించారు. పిల్లలఆరోగ్యం, గర్భిణీ స్త్రీల పోషణ, శిశు సంరక్షణ కేవలం మహిళల బాధ్యతే కాదు పురుషులు కూడా ఈ ప్రయాణంలో భాగస్వామ్యం అవ్వాలని తెలిపారు. పురుషుల ఆధ్వర్యంలో పోషకాహార వంటల పోటీలు నిర్వహించారు. పురుషులకు మహిళలకు, స్థానికంగా దొరికే చిరుధాన్యాల గురించి అవగాహన కల్పించారు. అలాగే శిశు సంరక్షణలో పురుషుల సహకారం తప్పనిసరిగా ఉండాలి, తండ్రిగా పిల్లల ఆహారం, నిద్ర, ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి అన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలకు తమ భర్తలు పోషకాహార సహాయం, ఆరోగ్య సేవలకు కుటుంబ సభ్యుల పోషణ గురించి పురుషులతో సిడిపిఓ చర్చించారు. కుటుంబ పోషణపై పురుషులు చురుకుగా పాల్గొనడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యం మెరుగు అవుతుంది, అలాగే సమాజంలో లింగ సమానత్వం కూడా పెరుగుతుంది అన్నారు. ప్రతి కుటుంబంలో ఆరోగ్య సంరక్షణలో పురుషులు తీసుకునే ప్రతి చిన్న అడుగు పెద్ద మార్పుకు దారితీస్తుంది, అలాగే పురుషులు ముందుకు వస్తే కుటుంబం కూడా ముందుకు పోతుంది అన్నారు. ఈ కార్యక్రమానికి చిన్న పిల్లల తండ్రులు, మహిళలు గర్భిణీ స్త్రీల భర్తలు సెక్టార్ సూపర్వైజర్స్ ఈశ్వరమ్మ, శాంత కుమారి, తిరుపాల్ భాయ్, బ్లాక్ కోఆర్డినేటర్ వెంకట రంగయ్య, కనేకల్ అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ పారదర్శకంగా జరగాలి.

గ్రామాలలో చాటింపు వేసి రైతులందరికీ సక్రమంగా పంపిణీ చేయాలి: సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున



అధికారులకు వినతి పత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు


రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం యూరియా పంపిణీ పారదర్శకంగా గ్రామాలలో చాటింపు వేసి ప్రతి రైతుకు యూరియాను సక్రమంగా అందజేసి పంటలను రక్షించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి పట్టణంలోని వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయం ముందర ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, జిల్లాలో ఆగస్టు సెప్టెంబర్ నెలలో వర్షాలు అధికంగా కురవడంతో మరియు హెచ్ఎల్సీ కాలువకు నీరు రావడంతో రైతులు పంటలు సాగు చేస్తున్నారని అయితే రైతులు పండిస్తున్నటువంటి పంటలకు అవసరమైనటువంటి ఎరువులు ముఖ్యంగా యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల జిల్లా రైతంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు అవసరమైనంత యూరియాను సరఫరాచేసి రైతన్న ఆదుకోవాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా యూరియా వాడకాన్ని తగ్గించుకుంటే వారికి రాయితీఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం అంటే రైతులను వంచించడమేనని అన్నారు. ప్రభుత్వం రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులకు యూరియాను పంపిణీ చేస్తామని చెప్పున్నప్పటికీ ఆచరణలో మాత్రం ఎక్కడ కూడా రైతులకు సరిపడే యూరియాను పంపిణీ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా కొరతను ఆసరాగా చేసుకుని అనేకమంది అక్రమంగా నిలువ చేసుకుని అధిక ధరలకు అమ్ముకుంటున్నారని అటువంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకొని వారి యొక్క లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కావున యూరియా పంపిణీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ తీసుకొని పారదర్శకత పాటించి గ్రామాల్లో చాటింపు వేసి రాజకీయ జోక్యం లేకుండా రైతులకు అవసరమైన యూరియాను పంపిణీ చేసే విధంగా డివిజన్ మండల గ్రామస్థాయిలో అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు మదు తిమ్మరాజు శంకర్ రమేష్ కృష్ణ నాయక్ ఆంజనేయులు అశోక్ కుమార్ వన్నూరు స్వామి అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాలు బహిరంగ వేలం

30 వేల రూపాయల విలువైన మద్యం ధ్వంసం

కణేకల్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



వేలంపాట నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

కణేకల్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌లో శుక్రవారం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ వారి ఆధ్వర్యంలో వివిధ మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలంపాట వేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ ఆర్. ఉమా బాయి మాట్లాడుతూ గతంలో వివిధ మద్యం కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించామని.వేలం ప్రక్రియలో మొత్తం 1,14,500 రూపాయలు లభించగా, ఆ మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు చలాన్ రూపంలో జమ చేయడం జరిగిందని అన్నారు. అలాగే వివిధ మద్యం కేసులలో పట్టుబడిన డ్యూటీ పేడ్ లిక్కర్, నాన్ డ్యూటీ పేడ్ లిక్కర్ మరియు ఐడి లిక్కర్ కలిపి మొత్తం 63.65 లీటర్లు 30,వేల రూపాయల విలువైన మద్యాన్ని ధ్వంసం చేయబడినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్. ఉమా బాయి మాట్లాడుతూ, మద్యం కేసులపై కఠిన చర్యలు కొనసాగుతాయని, పట్టుబడిన వాహనాలు మరియు మద్యం సరుకు చట్టపరమైన విధానాల ప్రకారం వేలం వేయడం లేదా ధ్వంసం చేయడం జరుగుతుందని తెలిపారు.

# కోటి మొక్కలు నాటే లక్ష్యాన్ని అధిగమించాలి

శ్రీ సత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 19, ప్రభాతవార్త



అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

గ్రీన్ శ్రీ సత్య సాయి లో భాగంగా జిల్లా వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే లక్ష్యాన్ని అధిగమించాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ జిల్లా అటవీ అధికారి జి.శ్రీనివాసులు, డ్వామా మరియు డిఆర్డిఏ పీడీ నరసయ్య, జిల్లా విద్య అధికారి కృష్ణయ్య, ఇతర అధికారులకు పలు సూచనలుచేశారు. అన్ని శాఖల అధికారులకు మీ యొక్క జురిడిక్షన్ లో ఉన్నటువంటి మొక్కలు నాటుటకు అనువైన ప్రదేశములను మ్యాపు రూపములో పొందుపరిచి సమర్పించాలన్నారు. కావాల్సిన మొక్కల వివరాలను డీఎఫ్ఓకు ప్లాంటింగ్ ప్లాన్ సమర్పించాలన్నారు. ఉన్న అన్ని నగర వనముల యందు నాటుటకు అనువైన ప్రదేశములలో ఔషధ మొక్కలను మాత్రమే నాటుటకు ప్లాన్ చేయవలసినదిగా కోరారు. ఈ యొక్క కార్యక్రమములో భాగంగా ప్రభుత్వేతర సంస్థలు ఎవరైనా ముందుకు వచ్చిన వారి సహకారం తీసుకొని ఈ యొక్క బృహత్తర కార్యక్రమమును పూర్తి చేయాలని సూచించారు. కొన్ని బోడికొండలను గుర్తించి వాటికి కావాల్సిన మొక్కలను సామాజిక వన విభాగం నుండి తీసుకొని మొక్కలు నాటి కార్యక్రమము చేయవలసినదిగా డ్వామా పిడిని ఆదేశించారు. అక్టోబర్ రెండవ తేదీ గాంధీ జయంతిని పురస్కరించుకొని"స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ భారత్ " ఆ దినం నాడు జిల్లాలో విరివిగా మొక్కల నాటు కార్యక్రమమునకు ప్రతి పౌరుడు సహకరించాలన్నారు. దీనికి గాను జిల్లా అటవీ అధికారి సామాజిక వన విభాగము ద్వారా కావాల్సిన మొక్కల వివరములతో ఉత్తరము ఇవ్వవలసినదిగా కోరారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఎంపిడిఓ కేశవరెడ్డి

గుడిబండ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కేశవరెడ్డి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే పరిసరాల పరిశుభ్రత వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రకాష్, చక్రవర్తి, రిసోర్స్ పర్సన్ చంద్రప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందప్ప, పిఈటి అజహర్, గ్రామపంచాయతీ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జక్కలవడికలో ప్రత్యేక వైద్య శిబిరం

కనేకల్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



వైద్య శిబిరం నిర్వహిస్తున్న డాక్టర్లు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో "స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం భాగంగా జక్కలవడికి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని డా. మల్లీశ్వరి పర్యవేక్షణలో శుక్రవారం నిర్వహించారు. మహిళల ఆరోగ్యం, పోషణ, పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి గురించి గ్రామ మహిళలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళల్లో ఎక్కువగా కనిపించే క్యాన్సర్ వ్యాధులపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగాఉండాలని, ఏవైనా చిన్నపాటి అనుమానాలు ఉన్నవెంటనే స్కానింగ్‌పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరంలో గ్రామ ప్రజలకు బీపీ, డయాబెటిస్ పరీక్షలు నిర్వహించి, వ్యాధిగ్రస్తులకు ఉచిత మందులు అందజేశారు. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న మహిళలు, కిశోర బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి, రక్తహీనత ఉన్న వారికి అవసరమైన మందులు అందజేశారు. ఇక పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. యుక్తవయసు బాలికలు, మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లేశ్వరి, ఎం పి హెచ్ (ఎ) మురళీకృష్ణ ,ఎం ఎల్ హెచ్ పి రాజేశ్వరి ,ప్రియాంక కస్తూరి ఏఎన్ఎం ఇందిరా, ఆశా వర్కర్లు లక్ష్మి, మాదేవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, , 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాబు హామీలన్నీ మోసపూరితమే

కనేకల్లు సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ప్రజలను మోసం చేశాడని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కె ఉషారాణి అన్నారు. కనేకల్ మండల కేంద్రం నందు శుక్రవారం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇల్లు తిరుగుతూ ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు ఇచ్చిన వాగ్దానాలను పాంప్లెట్లను పంచి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి జడ్పిటిసి పద్మావతి చంద్రశేఖర్ రెడ్డి హళ్లి నాగరాజు వేమన్న మారెన్న బద్రీనాథ్ పాల్గొన్నారు.

# మడకశిరలో దస్తావేజు లేఖరుల పెన్ డౌన్

మడకశిర సెప్టెంబర్ 19 ప్రభాతవార్త;



సబ్‌రిజిస్ట్రార్ కు వినతిపత్రాన్ని ఇస్తున్న లేఖరులు

రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్ కార్యక్రమంలో భాగంగా మడకశిరలో లేఖరులు శుక్రవారం పెన్ డౌన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక తహశీల్దార్ కు స్థానిక సబ్ రిజిస్ట్రార్ కు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన కొన్ని విధానాలు ఆధార్ ఓటిపి, స్థానిక సంస్థల డేటాబేస్ ఆధారంగా ఇంటి ఆస్తుల రిజిస్ట్రేషన్లు మరియు రిజిస్ట్రేషన్ శాఖకు సంబందించిన కార్డ్ ప్రైమ్ సాఫ్ట్‌వేర్‌లోని సాంకేతిక లోపాల వలన దస్తావేజు తయారీ అనేది కష్టమవుతుందని జాప్యమవుతుందని దీనివల్ల ప్రజలు మరియు దస్తావేజు లేఖరులు చాలా ఇబ్బందులు పడాల్సివస్తుందని వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వెంటనే ఈ విధానాలను మార్చాలని కోరుతూ 19వతేది శుక్రవారం, 20 వ తేది శనివారం ఈ రెండు రోజులు పెన్ డౌన్ నిర్వహిస్తున్నామని వారు తెలియజేశారు.

# పని ఒత్తిడిని తగ్గించాలని సచివాలయ సిబ్బంది వినతి



ఎంపీడీవో కు వినతి దృశ్యం

అమరాపురం సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

అమరాపురం మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామారావుకు, సచివాలయఉద్యోగస్తులు రాష్ట్ర వార్డ్ సచివాలయ ఉద్యోగస్తులు పిలుపు మేరకు అన్ని శాఖల ఉద్యోగులు కలసి వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు. సచివాలయ ఉద్యోగులు తమ ప్రధాన డిమాండ్లను విద్యార్హత, సర్వీస్ ఆధారంగా ప్రమోషన్లు ,నోషనల్ ఇంక్రిమెంట్లు కల్పించాలని మరియు డోర్ టు డోర్ సర్వేలను క్లస్టర్ మ్యాపింగ్ చేసి, గత ప్రభుత్వంలో వాలంటీర్ల నిర్వహించిన విధులను తమకు అప్పగించడం అనేది మా ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసినట్లే అని సచివాలయం ఉద్యోగస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులుసుదాకర్, నరేష్ బాబు, యోగానంద్, గౌరమ్మ, రాజేష్, వీర కరియన్న, సురేష్, ఈరన్న, సచివాలయం ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# కందుకూరు రైతులకు యూరియా పంపిణీ



రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురంరూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామము లోని రైతులకు యూరియా పంపిణీ చేశామని వ్యవసాయ శాఖ మండల విస్తరణ అధికారి మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా సంయుక్త కలెక్టర్, జెడిఎ, ఏడిఏ, ఏవో ఆదేశాల మేరకు శుక్రవారం కందుకూరు గ్రామంలోని రైతులకు 140 బస్తాల యూరియాను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. యూరియా అవసరమైన రైతులందరికీ పంపిణీ చేయడంతో రైతులందరూ ఎమ్మెల్యే పరిటాల సునీతకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మురళీకృష్ణ టిడిపి నాయకులు బాలకృష్ణ, పోతులయ్య, పెద్దన్న, మురళి, పాల మల్లికార్జున, రమేష్, రామచంద్ర, పూల ఓబిరెడ్డి టిడిపి నాయకులు మరియు రైతు సేవా కేంద్ర సిబ్బంది మల్లికార్జున భరత్ జయచంద్ర రెడ్డి అపర్ణ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జక్కంపూడి రాజాను కలిసిన భాను కోట శివ



జక్కంపూడి రాజా ను కలసిన భాను కోటశివ

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఇంటికి విచ్చేసిన యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా ని మర్యాద పూర్వకంగా కలసిన రాచనపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ వైఎస్ఆర్సిపి నాయకుడు భాను కోట శివ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కె కె కాలనీ లో పోషణ మహోత్సవాలు



కేకే కాలనీలో పోషణ మహోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, 19 సెప్టెంబర్ ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండల కక్కలపల్లికాలనీసచివాలయం1లో సిడిపిఓ ఉమా శంకరమ్మ ఆదేశాల మేరకు సూపర్వైజర్ భారతి ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ ఉమా శంకరమ్మ పీహెచ్ సి డాక్టర్ గణేష్ గణేష్ హాజరయ్యారు.. ఉమా శంకరమ్మ మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే పౌష్టికాహారంతోనే సాధ్యమని, మరియు చిన్నపిల్లల్లో పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం వంతులుగా ఎదిగి సమాజంలో బలమైన వ్యక్తులుగా నిలబడతారని పిల్లల్లో ఊబకాయం రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగింది. గణేష్ మాట్లాడుతూ క్యాన్సర్ వచ్చినప్పుడు మనం ఏ విధంగా ఫస్ట్ స్టేజ్ లోనే గుర్తించాలి మరియు అదే రాకుండా మనం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలు తెలియజేయడం జరిగింది , ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సరళ, హసీనా, రామలక్ష్మి, నాగలక్ష్మి మరియు తల్లులు పాల్గొన్నారు.

# పంచాయతీలలో పన్ను వసూలు వంద శాతం పూర్తి చేయాలి

డి డి ఓ నాగ శివ లీల

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



పన్ను వసూలు వివరాలు అడిగి తెలుసుకుంటున్న డి.డి,ఓ.

అనంత రూరల్ మండలంలో ఇంటీ పన్నులు వంద శాతం పూర్తి చేయాలని డి.డిఓ నాగ శివలిలా, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు తెలియజేశారు. శుక్రవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లికాలనీ, ఏ.నారాయణపురం పంచాయితీని వారు గ్రేడ్ 1పంచాయతీ కార్యదర్సులు యు.హి దయతుల్లా, ప్రవీణ్ బాబు తో కలసి తనిఖీచేశారు. అనంతరం వారు పంచాయతీ కార్యాలయ సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కి సంబందించిన ఇంటీ పన్నుల వివరాలు, పన్నేతరాలు, మరియు గ్రామ పంచాయితీ ప్రొఫైల్ కు సంబందించిన అన్ని వివరాల నమోదుపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ లో ఇంటీ పన్నులు, పంచాయితీ సర్వేలు వంద శాతం పూర్తి చేయాలని వివరాలు నమోదులో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జక్కంపూడి రాజాను కలిసిన సాదిక్ వలి, ఎంపీటీసీ మహబూబ్ బీ



జక్కంపూడి రాజా ను కలసిన రుద్రంపేట వైసీపీ నాయకులు.

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా అవుడా మాజీ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ ఇంటికి విచ్చేసిన యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజాని మర్యాద పూర్వకంగా కలసిన ఎస్ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ వలి, ఎంపీటీసీ మహబూబ్‌బీ, వైఎస్ఆర్సిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

